

# మిత్రత్రయం

వల్లంపాటి వెంకటసుబ్బయ్య

"మేము అంటే మిత్రత్రయానామ ప్రసిద్ధులైన సత్యం, శివం, సుందరం ఇకమీదట స్త్రీలజాలంలో పడకుండా మా జీవితాలను దేశసేవకు అంటే మగవారి సేవకు అంకితం చేస్తాం." ఇది అమ్మాయిలకు నోట్సులు అరువిచ్చి, వారి టెన్నిస్ బాల్ చింతమానులో చిక్కుకుంటే మానెక్కి తీసిచ్చి, వారి చిరునవ్వుకు ఒళ్లంతా కళ్లు చేసుకుని ఎదురుచూచి, అందుకోలేక నిరాశపడి, సకలవిధాలుగా వారిని ఆకర్షించడానికి ప్రయత్నించి విఫలులైన మిత్రత్రయం చేసిన భీకరప్రతిజ్ఞ!

ప్రతిజ్ఞా నిర్వహణం మాత్రం చాల శాస్త్రోక్తంగానే జరిగింది. సభాప్రారంభంలో మిత్రత్రయ నాయకుడైన సత్యం ఆంజనేయదండకం చదివాడు. తరువాత తమ పాతజీవితాలకు నిప్పంటిస్తున్నట్లుగా సిగరెట్లు ముట్టించారు.

"చేతిలో ఎలాగూ అగ్ని వుంది. అందువల్ల 'అగ్నిసాక్షిగా ప్రమాణంచేద్దాం." సవరణ ప్రతిపాదించాడు శివం. "వివాహ సమయంలో భార్యను స్వీకరించబోయే భర్త అగ్నిసాక్షిగా స్వీకరిస్తాడు. ఆడగాలిసైతం పీల్చడానికి నిరాకరించే మనం అగ్నిసాక్షిగా ప్రమాణం చెయ్యడం అసబబు" అభ్యంతరం లేవదీశాడు సుందరం.

అలా కాస్సేపు చర్చించుకున్న తరువాత ఆత్మసాక్షిగా ప్రమాణం చెయ్యాలన్న సత్యం అభిప్రాయానుగుణంగా కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

మిత్రత్రయం అత్యవసర సమావేశం అసాధారణంగా సమావేశమై పై తీర్మానాలనామోదించి క్రిందిప్రతిజ్ఞ చేశారు:

1. మనం బ్రతికినన్ని దినాలూ అవివాహితులుగా వుండాలి.

2. మనం మంచి మంచి సూట్లూ, నిగనిగలాడే సిల్కులాల్చీలు ధరించడంద్వారా, స్త్రీలచేత ఆకర్షింపబడి ప్రతిజ్ఞకు ప్రమాదం సంభవించగల ప్రమాదం వుంది. అందువల్ల మానెయ్యాలి.

3. ఈలోగా అమ్మాయిలు ఎక్కువగా సిగరెట్లుతాగే అబ్బాయిలనే ప్రేమిస్తున్నట్లు లాబీవర్గాల విశ్వసనీయవార్త. కాబట్టి మనం ధూమపానం తక్షణం మానెయ్యాలి.

మరా : చివరిసారిగా ప్రతిజ్ఞా సమయములో త్రాగడానికి అనుమతించబడుతుంది.

4. 'మిత్రత్రయం'లో ఎవరైనా ఏ అమ్మాయినైనా ప్రేమిస్తున్నట్లు అనుమానం కలిగితేచాలు (ఆ "ప్రేయసి" ప్రేమించక పోయినా సరే) వాడు మిగిలిన ఇద్దరూ విధించగల శిక్షకు బాధ్యుడు.

ఈ తీర్మానాల ప్రతిజ్ఞల అనంతరం సమావేశం కాలనిర్ణయం లేకుండా వాయిదా పడింది.

ఈ అపూర్వవ్యక్తులను చూసి కాలేజిలో అందరూ విరగబడి నవ్వారు. "వీరు ప్రేమించిన ఏ అమ్మాయేనా వీరికోసం కడగంటిచూపు ప్రసాదిస్తేనా!" అన్నాడు స్థానికపత్రికలో కథ అచ్చేయించుకున్న ఒక రచయిత.

కానీ మిత్రత్రయం తమ నిష్ఠాగరిష్ఠతను నిలుపుకోవడంలో వెనుకంజ వేయలేదు. వెనుకనుండి ఎవరైనా పిలిస్తే కళ్ళకు చెయ్యి అడ్డంవుంచుకొని "ఆడా? మగా?" అని ప్రశ్నించి, "మగ" అని ధ్రువపరచుకున్న తర్వాతగాని మాట్లాడేవారుకారు. ఇలా మిత్రత్రయం నిష్ఠను కాపాడుకుంటూ మగపిల్లలు ఆడపేర్లతో రాసే ప్రేమలేఖలను తిరస్కరిస్తూ వస్తున్నారు.

* * *

ఒక దినం మిత్రబృందంలో మొదటివాడైన సత్యం ఒకానొక బస్‌స్టాప్‌వద్ద నిల్చున్నాడు. ఒక 'హైహీల్డుయువతి' వచ్చి అతనివెనుకే నిలబడింది. స్త్రీవాసన పసిగట్టిన సత్యం వెనక్కు తిరిగి "హైహీల్డుయువతి"ను చూసి, స్త్రీని చూసిన పాపానికిపరిహారంగా ఆంజనేయ దండకం పఠించి, తక్షణం అక్కడనుండి వెళ్ల నిశ్చయించుకున్నాడు. అలా నాలుగడుగులు వేశాడో లేదో "మిస్టర్!" అన్న కలకంఠ మాధుర్యానికి యాంత్రికంగా ఆగిపోయ్యాడు. "ఈ ఉత్తరం కాస్త పోస్ట్ చేస్తారా?" అంది ఆ యువతి మరీ దగ్గరగా నిలబడి.

ఆవిడ రాసుకున్న అత్తరు పరిమళం సత్యం గుండెల్లోకిపోయి గుబ్బుదిరిగింది. దానికి చలించకుండా ఉత్తరం అందుకోకుండా ఆలోచించాడు. ఎందుకైనా మంచిదని ప్రతిజ్ఞలోని పదజాలాన్ని జ్ఞాపకం చేసుకొని, యిందులో యేమైనా 'హాలం' వుందా అని యోచించి, లేదని నిశ్చయించి,

ఆ మాటకే స్వాగతంగా అనుకొని, 'హారం' అని ప్రకటించగా అని ఈ విరం అందుకున్నాడు సత్యం. ఏ [illegible] లో ఆ హైహీల్డు యువతి చేతులు స్పృశించిన స్పర్శాసుఖం లభించింది సత్యానికి.

"ఇంత మధురమైన నా అనుభూతిని దాన్ని ఘాతంగా దేనికి వర్ణిస్తా లేవులు!" అని పెక్ పదిచేల మాటల్ని పందాన్ని పరుగెత్తే వేగంతో సంతోషం వుద్భవించింది.

"ప్లీజ్ తొందరగా విప్పండి." మళ్ళీ అంది హైహీల్డుయువతి ఎంతో ప్రార్థిస్తున్నట్లూ.

ఆమెకు బాధ కలిగించలేక వుత్తరం పోస్ట్ చేసి వచ్చాడు సత్యం.

"థాంక్స్...థాంక్స్...థాంక్స్" అంటూ విని కృతజ్ఞతను కళ్ళలోనుండి ప్రదర్శనం చేసింది.

ఏమనాలో తెలీక, చేతులు నలుపుకున్నాడు సత్యం.

ఆ వినజడలో "నేను కనబడుతున్నానా?" అంటూ దోక గులాబి. ఆ గులాబిగా నేను పుట్టకూడదా అనిపించింది సత్యానికి.

"ఛీ...! పిచ్చి ఆలోచన. జన్మలో అది తల్లో పూవుగా పుట్టలేదంటావు, రేపు నీ నూతనం అదీ కాలిజోడు హైహీల్సుగా పుట్టలేదంటావు. ఛ...ఛ!" తన కలాంటి ఆలోచన అందించినందుకు మొదటిసారి విసుక్కున్నాడు సత్యం.

ఇంతలో జరిగేసరికి బస్సు వచ్చి వెళ్ళిపోతోంది. అందులోనుండి చెయ్యి ఊపింది. తన మనసులోని కోర్కెలా, మన్మథుని విరావితనంలా పూగుతోంది. తనకు తెలీకుండానే చిరునవ్వు నవ్వేసి, చెయ్యి ఊపేశాడు సత్యం.

* * *

కాలేజీ వదిలి గంటయింది. కానీ యింకా యిల్లు చేరలేదు శివం. అలా రోడ్డున నడిచి నడుస్తున్నాడు.

సూర్యుడు ఇంటివైపులో అస్తమించి, మరో దేశంలో వుదయించే కార్యక్రమానికి మళ్ళీ వస్తుంటున్నాడు. ఉన్నట్టుండి సుదూరాన కనబడ్డ ఒక ఆకారాన్ని చూసి అవాక్కయిపోయాడు శివం. ఎవరో ఒక కర్పూరగంధి వయ్యారం ఒలకబోస్తూ వస్తోంది.

"రెప్పలు వాల్చకుండా, ధరిత్రిని పాదము లంటకుండినట్లు, తప్పక రంభయో, ఊర్వశియో, మేనకయో యుటుంచు భ్రమ కల్గకపోవును...యిక్కడ కర్పూరగంధి వట్టు." అని సంతోషం కలిగింది శివానికి. హృదయంలో కలిగిన యీ రసానుభూతిని మరింత బాగా అనుభవించాలంటే సిగరెట్టు చాల ముఖ్యమనిపించింది. తక్షణం సిగరెట్టు కొని, ముట్టించి, పెదవుల్ని గుండ్రంగా కున్నాలా చుట్టి పొగ వదిలాడు. "అబ్బ ఎంతటి ఆనందం!" అనుకున్నాడు శివం.

అతని హృదయంలోని ఆనందం పట్టిపట్టి కాలుగుండంటల పేటలు విరుచుకొంటాయి.

ఎదురుగా వస్తున్న ఆ కర్పూరగంధి దగ్గరగా వచ్చి ధీరంగా చూశాడు. చేతిలోని సిగరెట్టు కాలిపోతూంది. కాదనుకుని ఒకింత దగ్గరగా వచ్చింది. నోటిని దొర్లిపడుతున్న సిగరెట్టును తీసుకుందామా అంటే అసలి (కర్పూరగంధి) మరీ దగ్గరగా వచ్చేసింది. శివంలో కోపం ప్రజ్వలించింది.

"ఏయ్ విలే!" గర్జించాడు.

ఆ గూడ్స్ వాగన్ కిక్కుమని నిలిచింది.

"కళ్ళు నెత్తిన పెట్టుకు నడుస్తావా! ఇది పల్లెకు బజారనుకున్నావా మీ పెదనాన్నగారి వుద్యానవనమనుకున్నావా?"

"ఓ కొట్టిన గూడ్స్ వాగన్ మ లేరి యూ తచ్చినట్లుగా గజగలాడింది.

"ఆ యాక్సిడెంటు తప్పిపోయా! దారి తప్పి వచ్చాను నేను." పారించింది కర్పూరగంధి.

అనకాలం పగులుకోవడం ఇష్టంలేనట్లుగా పరుగెత్తాడు ఆ గూడ్స్ వాగన్.

శివం దబ్బబడాడు గానీ, కర్పూరగంధి పాత్ర్యంలో మళ్ళీ రక్తం వుడుకెక్కింది.

"నేను వస్తానండి" అన్నట్లుగా చూసి నడక సాగించిందా విడ హైహీల్స్ల హృదయం విప్పనంతో.

"వస్తానన్నట్లు చూచి వెళ్ళిపోతోందేం?" అనుకున్నాడు శివం.

"గోడుపై నడిచేటి ఎలనాగ సోయలు మింటిపై పరుగెత్తు అందాల మెయిలు" పటికి రెంటికి మధ్యవున్న భేదం తేలిగా తెలుసుకుంటూ రూమాముఖుడయాడు శివం.

* * *

సుందరానికి పకోడీలంటే భలే యిష్టం. ఆరోజు సాయంకాలం మార్వాడీ సేటు దుకాణందగ్గర పకోడీలు కొంటున్నాడు. విధి ధర్మాల సువాసనలు కడుపాత్రం అధూరిండు నిర్భయంగా పకోడీలతో అంగడి ముందున్న బెంచీల క్రిక్కిరిసి వున్నాయి.


"పకోడీల బెంగుడు సేవుకు వృత్తం చాడు." అని ప్రశ్నించడానికి గిరాకీకి ఇంక చేతంలా తనకో "ఖజరిత్నా" లేకపోయిందందుకు విచారిస్తూ పకోడీలను చూస్తున్నాడు.

"ఓ పావుకేజీ కోవా కట్టియ్యండి" అంది వెనుకనుంచి ఒక కలకంఠి కంఠం.

ఆ కంఠం వినగానే అసలే మల్లెలు వికసించినట్లు, కోయిలలు కూసినట్లు తన హృదయంలో, "పూవుందావులు మా కౌరంద ఝంగాలుప్పొంగి"నట్లు అట్లు, ఇట్లు, ఎట్లో అనిపించింది సుందరానికి.

సేటు కోవాపొట్లం కట్టిచ్చాడు అకలకంఠి కంఠి రూపాయి యివ్వబోయి నేలమీద జారవిడుచుకుంది.

"ఇంత సుకుమారి మట్టిలో చెయ్యిపెట్టి వెనుకతుందేమో!" అని భయపడి వదికిచ్చాడు సుందరం.



# ఆంధ్రసచిత్రవారపత్రిక

# సంక్రాంతి ప్రత్యేకసంచిక

ఆంధ్ర సచిత్రవారపత్రిక 13-1-60 తేదీ సంచిక సంక్రాంతి ప్రత్యేకసంచికగా వెలువడుతుంది.
దసరా, దీపావళి సంచికలవలెనే సంక్రాంతిసంచిక కూడా మా అసంఖ్యాక పాఠకలోకానికి
ఉల్లాసోత్సాహాలు కలిగించే కానుకగా సమర్పించాలని మా ఆశయం.

సంక్రాంతి సంచికకు ప్రత్యేకంగా వ్యాసాలు, కథలు, పద్యాలు, గేయాలు, రేఖాచిత్రాలు, ఫోటోలు,
పంపించగోరువారు డిసెంబరు 20 వ తేదీలోగా మాకు అందేటట్లు పంపించ మనవి.
వాటిపై "సంక్రాంతి సంచికకు" అని కూడా వ్రాయాలి.

## ★ మిత్రత్రయం ★

"థాంక్స్" అంది కలకంఠ కంఠి.

ఆకంఠంలో ప్రణయ వీణానాదం వినిపించింది సుందరానికి.

* * *

మిత్రత్రయం రూము చేరారు. భోజనానంతరం పడుకున్నారు. (అంటే గదవలేదని వేరుగా చెప్పడం అనవసరమనుకుంటాను.) నిద్రరాలేదు. వారి వారి ప్రేయసి (వారు ప్రేమించినట్లు నిశ్చయించేశారు) కళ్ళ ఎదుట ప్రత్యక్షమవుతోంది. విరహగీతాలు పాడలేకపోయినందుకు చాల విచారపడ్డారు. ప్రతిజ్ఞ చేసినందుకు కూడ తమ్ము తాము నిందించుకున్నారు. "ప్రతిజ్ఞ మండ"! అని తిట్టారు ఒకరికి వినబడకుండా ఒకరు.

సత్యం తన "హైహీల్డురూప" తాలూకు హైహీల్సు మందం అంచనావేసి ఎగసి ఎగసి పగిలిపోదునో!" అనిమానంగా గానంచేశాడు.

శివం తన కప్పురగంధి యొక్క వయ్యారం తలిచి రేఖాచిత్రం మనసులో గీసుకొని, ఎవరికీ తెలీకుండా త్రివర్ణ చిత్రాన్ని గీచి ప్రపంచ పోటీకి పంపాలనుకున్నాడు.

సుందరం తన కలకంఠకంఠియొక్క స్వరమార్దవాన్ని గూర్చి తెల్లవారితే ఏదైనా రాసేదో, గీచేదో చెయ్యాలనుకున్నాడు.

మరుసటి దినం కాలేజీనుండి రాగానే తీర్మానాలను వుల్లంఘిస్తూ ఒకరిని మించి మరొకరు డ్రస్ చేసుకున్నారు. "ఎందుకు?" అని ప్రశ్నించడానికి ఎవరికీ వీలులేకపోయింది.

తమ తమ సంకేత స్థలాల్లో (కాని అన్నీ బహిరంగస్థలాలే) తమ ప్రేయసులని మాట్లాడించి, వారి వాగమృత వర్షధారలతో పులకించి పోయ్యారు. ఇలా జ్యోత్స్న కళ్ళ పెరిగే వేగంతో వారి ప్రేమ దిన దిన ప్రవర్ధమానమైంది.

కథానాయకుడు కష్టాల్లో వుంటే స్వర్గం నుండి అమృతం యిత్యాదులు తెలుగు జానపదచిత్రాలలో వచ్చే వేగంతో ఆదివారం వస్తోంది. ఆ ఆదివారాన్ని ఎన్. జి. వో. జీతంలా సార్థకం చేసుకోదలచిన మిత్రత్రయం, ఆ ఆదివారంనాడు తమ తమ ప్రేమల్ని బహిర్గతం చేసి మిగిలిన యిద్దరూ యిచ్చే కిక్షేమిటో చూడాలనుకున్నారు.

ఇటువంటి సమయాలు, సమస్యలూ సంఘటిల్లినప్పుడు మిత్రత్రయానికి శ్రీ పురందర్ గారే శరణ్యం. "అన్యథాశరణం నాస్తి" అని భావించి శ్రీ పురంధర్ దగ్గరకు వెళ్ళి (ఒకరికి తెలీకుండా మరొకరు) "త్వమేవ శరణం మమ" అన్నారు.

శ్రీమాన్ పురందర్ గారు ధీరగంభీరుడు. దంతతధూమ పానా సక్తుడు, నిరంతర అపరాధ పరిశోధకనవలా పఠనాసక్తుడు. ఎరుభుజములవాడు. ప్రఖ్యాత డిటెక్టివ్ యుగంధర్ కు తనకూ పేర్లలో సామ్యంతోబాటు సామీప్యం వుండబట్టే, కొండొకచో తనకు లేడీ సెక్రటరీ లేదని విచారించినా అంతటవాడననుకున్నవాడు. అతను వీరి కరుణామయ ప్రేమగాథలను విని, సిగరెట్టు ముట్టించి, తల తాటించి, ఒక "ప్లాను" యిచ్చాడు.

"ఆదివారంనాడు మీ మీ హృదయేశ్వరుల్ని "టీ"కి పిలవండి. తర్వాత నేను చూచుకుంటాను." అన్నాడు అందరితోనూ విడి విడిగా.........

అందరూ ఎదురు చూచిన ఆదివారం రానే వచ్చింది. సాయంకాలం నాలుగు గంటల వేళకు తమ హృదయేశ్వరుల రాకకు మిత్రత్రయం ఎదురు చూస్తూ కూచున్నారు.

"ఏం అలా చూస్తున్నావ్?" ప్రశ్నించాడు సత్యం.

"నీలాగే!" శివసుందరాల కంఠాలు ఏకమయ్యాయి.

తమ గుండెల్లో ఎవరో నడిచినట్లుగా మేడమెట్లమీద చప్పుడయింది. ఊపిరి బిగబట్టి చూశారు. కాలర్ సర్దుకుంటూ గడియారం చూసుకుంటూ పొగవిడుస్తూ వచ్చిన వాడు పురందర్.

మిత్రత్రయం నిరాశగా కూలబడ్డారు. గంభీరమైన అంటే భరించలేని నిశ్శబ్దం ఆ

(13 వ పేజీ చూడుడు)

నాయనా! ఈ రూపం ఉపసంహరించు" అని వసుదేవుడు దేవుణ్ణి అర్థించాడు.

భగవంతుడు రూపాన్ని ఉపసంహరించాడు. "నందగోపునికి ఒక కూతురు పుట్టింది. ఇప్పుడు నన్ను అతనియింటికి తీసుకొని వెళ్ళి, యశోదపక్కలో వుంచి, ఆ దారికను ఇక్కడకు తీసుకురా. ఇది శీఘ్రం జరిగిపోవాలి." అని భగవంతుడు తండ్రిని ఆజ్ఞాపించాడు.

నందగోపుడు మందనుండి మధురకు వచ్చి కొంతకాలమైంది. ఒకటి, యశోద చూలు; రెండు, రాజుకు పన్నులు కట్టవలసి యుండుట - కారణములుగా ఆయన మందనుండి మధురకు వచ్చి వున్నాడు. సపుత్ర స్త్రీకంగా వచ్చివున్నాడు. ఇప్పుడు భగవంతుడు ఇటూ ఆజ్ఞాపించాడు. ఆజ్ఞ ఇచ్చిన భగవంతుడు ఇప్పుడు దేవకీదేవి తొడలపై, కల్పాంతతోయధిని వటపత్రంపై శయనించిన శిశువులాగా వున్నాడు. ఈ శిశువు పుట్టినట్లు తెలిస్తే కంసుడు ఎగ్గు చేస్తాడు. అది తాను సహించలేననుకున్నాడు వసుదేవుడు.

ఈ శిశు జననం సంగతి ఏ దాసీలన్నా చూచారా! వసుదేవుడు బయటికిపోయి చూచినాడు. ఎక్కడా సడిలేదు. చప్పుడులేదు. కావలివారిదగ్గరనుంచి అంతా గాఢనిద్రలో మునిగిపోయి వున్నారు. వసుదేవుడు తిరిగి ప్రసూతి గృహంలోకి వచ్చి దేవకితో మాట్లాడినాడు. ఆ విడ శిశువును ఇవ్వలేక ఇవ్వలేక ఇచ్చింది. వసుదేవుడు నందగోపుని యింటికి ఆ పిల్లవానిని చేతులలో పొత్తిళ్ళ గుడ్డలలో పట్టుకొని బయలుదేరినాడు. దారి అంతా నిశ్శబ్దంగా వుంది. అసలు నగరమే నిశ్శబ్దంగా వుంది. ఏ ఒక్కరూ మేల్కొని వున్నట్లు లేదు. నందగోపుని యింటివద్దకూడా అంతా నిశ్శబ్దము. తలుపులు తీ. వున్నాయి. ఆయన సరాసరి లోపలకు వెళ్ళినాడు. ఇంటిలో అంతా విష్ణుమాయా విమూఢులై తొంగి నిద్రపోతున్నారు. యశోద నిద్రపోతున్నది. ఆమెకు తాను ఆ ఆడకూతురును ప్రసవించినట్లే తెలిసినట్లు లేదు. ఆ యింటిలో ఎవరికీ తెలిసినట్లు లేదు. వసుదేవుడు ఆ పిల్లవానిని, ఆ ఆడశిశువుస్థానంలో వుంచాడు. ఆ ఆడశిశువును చేతుల్లోకి తీసుకున్నాడు. మగిడి తన మందిరానకు వచ్చి, ఆ శిశువును దేవకి చేతులకు ఇచ్చాడు. తర్వాత ఆ తల్లియూ, ఆ తండ్రియు ఒకరిముఖం ఒకరు చూచుకొనలేకపోయినారు. వసుదేవుడు కంసుని మందిరాలకు బయలుదేరి వెళ్ళినాడు.

శివశివ నేమనున్ విరయసీధువు ద్రాగిన యట్టివాసనై
శివముగు యాచనా పథము చెందని డెందమునందు కుందెదన్
తవిలి యదూద్వహున్ హృదయ తామరసంబున యందు గల్పితో
నవు అనువున్ రచించి కరుణన్ తిలకించిన చాలురా, శివా!

ఇది అవతార పర్వము.

## 'కుక్కలసేన'

కాన్పూర్‌లో ఇటీవల చాలా హంగామా చేస్తున్న మాయాహంతకుని పట్టు కనిపెట్టి పట్టుకోడానికి పోలీసు శాఖవారు 'కుక్కల సేనను' పంపుతున్నారు. ఈ హంతకుడు యిప్పటికి పదకొండు మందిని ఎదుర్కొని ఆరుగురిని చంపివేశాడు.

చల్లగాలికోసం ఆరుబైట పడుకున్న వారిని రాత్రిపూట ఈ నరహంతకుడు పెదవ కణతలమీద బలంగా కొట్టి గుట్టుగా పీక నులిమేస్తున్నాడు. దీంతో కాన్పూర్‌కు పేరు 'గుండెదిగులూ, ప్రాణతల్లడం' గా మారి ప్రజలు ఏమారిపోకుండా ఉన్నారు.

కాన్పూరు పోలీసులు మాత్రం నిఘాపెట్టి [illegible]గా వీడికోసం వెతుకుతున్నారు.

## 'ధరసింహాసనమై—'

అందరూ పేరోలగం నిండి ఉన్నారు. పైన భగవంతుడూ ప్రేక్షకుడే. కురుస్తున్న జోరువానకూడా సాక్షి. ఇంకొగట్టి బజావు పోలీసులూ ఉన్నారు.

ఒక వ్యక్తి ధరసింహాసనమై, నభంబు గొడుగుకాగా, 'ఆసియా సామ్రాజ్య రమాపతి పట్టాభిషేకం' జరుపుకున్నాడు. ఇప్పటికి మహారాజు క్రింద 66 దేశాలు, కొద్దిఖండాలు ఉన్నాయట. 1966 క్రిస్టమస్ నాటికి 'సర్వ ప్రపంచ సార్వభౌముడో' (జగన్నాథుడు!) కాగలడట!

ఇంతకూ పేరోలగం లండన్‌లోని ట్రఫాల్గర్ స్క్వేర్. సభాసదులుపావురాలు, [illegible]తులూ. ఆమహానుభావుడు న్యూయార్కుకు చెందిన బిషప్ హోమర్ టామ్లిన్‌సన్.

## జలగండం

డాల్టన్ గంజ్‌లో ఒక పాలవర్తకుడు పాలలో 52.9% నీరుకలిపి విక్రయిస్తున్నందున స్థానిక మేజిస్ట్రేటు మూడునెలలు కఠినశిక్ష విధించారు. ఆ సందర్భంలో మేజిస్ట్రేటు ఇలా అన్నారు.

"పాలలో ఇంత నీరుకలిపి విక్రయించేవాడు సాటివారికి గొప్పశత్రువు. ఇటువంటి సంఘ విద్రోహకర చర్యలవల్ల ప్రజలెంత బాధపడుతున్నా ఈ కేసులు న్యాయస్థానానికి సామాన్యంగా రావు. కనుక శిక్ష కఠినంగానే విధించాలి." ★

# మిత్రత్రయం

(10 వ పేజీ తరువాయి)

గదిలో నిశ్శబ్దవికటాట్టహాసం చేస్తోంది....

ఉన్నట్లుండి మళ్ళీ మేడమెట్లమీద చప్పుడయింది...గుండెలు నిలిచిపోయేటంత పరిమళంతో క్షణంలో గది నిండిపోయింది. అందరూ తలెత్తి చూశారు. కలగాదని నిశ్చయించుకొని "గుడీవినింగ్! రండి" అని ముగ్గురూ ఆహ్వానించారు ఏకకంఠంతో.

శ్రీమాన్ పురందరి తేలుకుట్టినట్లుగా ఎగిరిపడ్డాడు.

"ఎవరీవిడ?" గర్జించాడు పురందర్ భ్రమ నుండి తేరుకొన్న తరువాత.

"నా 'హైహీల్డుయానా'" అన్నాడు సత్యం.

"నా కర్పూరగంధి" అన్నాడు శివం.

"నాకలకంఠకంఠి" అన్నాడు సుందరం.

పురంధర్ గారికి తల తిరిగిపోయింది. "అప్పాండికి మరెందుకొచ్చారు?" అన్నాడు శ్రీమాన్ పురందరి ప్రతిఘటిస్తున్నట్లుగా.

"బుద్ధి చెప్పడానికి" అందామాయాదుపేర్ల యువతి.

మిత్రత్రయం తాలూకు గుండెలు నిలిచినంత పనిచేశాయి.

"క్షమించండి" అన్నాడు మళ్ళీ పురందర్.

"ఎస్! కానీ యికమీదనైనా పత్తి వేషాలుమానమనండి" నిష్క్రమించిందావిడ.

"నేను లేకుంటే మీ గతేమయ్యేది" అన్నట్లు గంభీరమైంది శ్రీమాన్ పురందర్ గారి వదనారవిందం.

"మేము అంటే మిత్రత్రయనామప్రసిద్ధులైన సత్యం, శివం, సుందరములం, జీవితాంతం అవివాహితులుగావుంటూ స్త్రీలజాలంలో పడకుండా మా జీవితాలను దేశసేవకు, అంకితం చేస్తాం!" మిత్రత్రయం మళ్ళీ ఒకసారి ప్రతిజ్ఞ చేశారు. ★


* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును పాదా: రు. 8 స్పెషల్: రు. 5 అదన

స్పెషల్: 8/- ఇంగ్లీషున వ్రాయండి.

P. DEEVEE & Co (M-1) CALCUTTA-40